జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




ప్రజాజ్యోతి మహబూబ్‌నగర్ | శనివారం 13 డిసెంబర్ 2025 | పేజీలు:7

### రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు

# పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా సి.సి. కుంట, దేవరకద్ర, హన్వాడ, కోయిలకొండ, కౌకుంట్ల, మిడ్జిల్ మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల విద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ రెండవ విడత ఎన్నికల నిర్వహణపై కీలక సూచనలు ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూఈ నెల 14న జరగనున్న పోలింగ్‌కు ముందురోజు (డిసెంబర్ 13) డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణీ తప్పనిసరిగా జరుగాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూచించారు. మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తయిందని, పి.ఓ., ఓ.పి.ఓ.లను వార్డులకు కేటాయించినట్లు

మిగతా 2 లో..

### విపత్తుల నిర్వహణకు

# పటిష్ట వ్యూహం

జిల్లా స్థాయిలో మాక్ డ్రిల్స్‌కు సిద్ధం కావాలి

జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు



2 లో

### రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలకు

# కట్టుదిట్టమైన బందోబస్త్

శాంతియుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి -ఎస్పీ జానకి




**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో 14వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనున్న రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు సమగ్ర భద్రతా ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బీ ఎన్ ఎస్ ఎస్ 163 (సెక్షన్ 144) అమల్లో ఉండటంతో పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకు పైగా గుమికూడడాన్ని పూర్తిగా నిషేధించారు. డిసెంబర్ 12 సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు అమల్లో ఉండే

మిగతా 2 లో..

### గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కలిసి

# పనిచేద్దాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

5 లో





6 లో

### కాంగ్రెస్ ప్రజా పాలనలోనే

# గ్రామాల అభివృద్ధి

-కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను భారి మెజారిటీతో గెలిపించండి

-పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

### రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు

# పటిష్ట ఏర్పాట్లు

తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోపోలింగ్ బృందాల జాబితా స్పష్టంగా ప్రదర్శించాలి. జోన్ లవారీగా, రూట్ లవారీగా జి.పి., వార్డ్ల వివరాలతో బ్యానర్లు ఏర్పాటు చేయాలి. పి.ఓ., ఓ.పి.ఓ., జోనల్ అధికారులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలి. ఉద్యోగుల హాజరు ఐడీ, పేరు, సంతకాలతో నమోదు చేయాలి.
విధులకు గైర్హాజరైన పి.ఓ., ఓ.పి.ఓ.ల జాబితా మధ్యాహ్నం 12 గంటలకు తప్పనిసరిగా సమర్పించాలని, గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు, సస్పెన్షన్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ బృందాలకు భోజన ఏర్పాట్లు సమర్థంగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్ ఎ స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ, బ్యాలెట్ బాక్స్‌లు ఎ వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ బృందాలు మధ్యాహ్నం ఒంటి గంటకు బస్సుల్లో బయలుదేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్సులకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ వాహనాలకు వేరుగా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు.

మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ఓపెనింగ్, సీలింగ్‌పై డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో హ్యాండ్స్‌ఆన్ శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.
కౌంటింగ్ కేంద్రాల్లో టేబుల్స్ ఏర్పాటు ముందుగానే పూర్తిచేయాలని, పోలింగ్ ముగిసిన వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ వేగవంతంగా జరగేందుకు కావలసిన సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు.
ఉప సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.
తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, మండల స్పెషల్ అధికారులు సమన్వయంతో పని చేసి పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, జెడ్పీసీ ఈఓ, ఇన్‌ఛార్జ్ డిపిఓ వెంకట రెడ్డి, ఆర్డీవో నవీన్, డీఈఓ ప్రవీణ్ కుమార్, ట్రైనీ డిపిఓ నిఖిల శ్రీ తదితరులు పాల్గొన్నారు.

### విపత్తుల నిర్వహణకు

# పటిష్ట వ్యూహం

మహబూబ్ నగర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో) విపత్తుల నిర్వహణలో జిల్లా యంత్రాంగం మరింత పటిష్టంగా ఉండాలని, వరదలు మరియు ఇతర ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు. జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ (రిటైర్డ్) ఆధ్వర్యంలో వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు సంభవించినపుడు స్పందించాల్సిన తీరుపై ప్రతి జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని అథారిటీ సూచించినట్లు తెలిపారు.

అధికారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ గత అనుభవాలు, ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అత్యవసర స్పందన వ్యవస్థను మరింత బలపరచాలని అన్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో నీటి విడుదల కోసం పైనున్న ప్రాంతాలు%-%దిగువ ప్రాంతాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, ఎస్‌డీఆర్ఎఫ్ వంటి ఏజెన్సీలకు వేగంగా సమాచారం చేరేలా వ్యవస్థను నిర్మించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీ.ఎం యాదయ్య, అగ్నిమాపక అధికారి కిషోర్, పశువుమేర్ధక శాఖ అధికారి డా. మధుసూదన్ గౌడ్, డీఎస్ఓ గంప శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్

సైలెంట్ పీరియడ్‌లో ఇంటింటా ప్రచారం, ప్రజాసమావేశాలు, లౌడ్‌స్పీకర్లు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. ఓటర్లకు ఇవ్వనున్న చీటీల్లో వార్డు నంబర్, ఓటరు క్రమ సంఖ్య మాత్రమే ఉండాలని, అభ్యర్థి పేరు, గుర్తు లేదా పార్టీ పేరు ముద్రించడం నిషేధమని ఎస్పీ పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సెట్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు వాడడంపై కూడా నిషేధం అమల్లో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా వైన్ షాపులు డిసెంబర్ 12 సాయంత్రం 6 గంటల నుంచి డిసెంబర్ 15 ఉదయం 10 గంటల వరకు పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. మద్యం అక్రమ రవాణా, నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు గుర్తింపు కార్డు మాత్రమే తీసుకెళ్లాలని, ఇంక్, నీటి సీసాలు, కత్తులు, అనుమానాస్పద వస్తువులు తీసుకురావడం నిషేధమని తెలిపారు. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద బయటి వ్యక్తుల రాకను కూడా నిషేధించారు. ఓటు వేసిన వెంటనే ఎక్కడా గుమికూడకుండా ఇంటికి తిరిగి వెళ్లాలని సూచించారు. పోలింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, ప్రదర్శనలు పూర్తిగా నిషేధించబడ్డాయని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఎంసీసీ కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ జానకి స్పష్టం చేశారు.
ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సర్పంచు, వార్డు సభ్యులకు ఘన సన్మానం



గట్టు, డిసెంబరు 12 : మండ ల పరిధిలోని మాచర్ల గ్రామ సర్పంచ్ ఫలితం రాత్రి 12గంటలకు వెలువడింది. వార్డుల కౌం టింగ్ అనంతరం సర్పంచ్ అభ్యర్థి కౌంటింగ్‌ను మొదలు పెట్టారు. మండలంలోని 20 గ్రామాల ఫలితాలు రాత్రి 9గంటల కల్లా పూర్తి అయ్యా యి. కానీ మాచర్ల ఫలితం మాత్రం ఆలస్యం అయింది. గ్రామంలో ఆరుగురు మహిళా అభ్య ర్థులు పోటీలో ఉండగా ఉమ్మడి అభ్యర్థి బుడకల వజ్రమ్మ 173 ఓట్లతో విజయం సాదించిం ది. దీంతో గ్రామస్థులు సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బుడకల వజ్రమ్మతో పాటు వార్డు సభ్యులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటస్వామి గౌడు, మాజీ సర్పంచ్ వరలక్ష్మీ, నీలకంఠం, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, పీజీ శివప్పలు ఘనంగా సన్మానించారు.

## గెలుపు సంతోషం.. అంతలోనే విషాదం

### – నూతన సర్పంచ్‌కు పితృవియోగం

**ఊర్కొండ, డిసెంబరు 12 :**

నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొం డ మండలంలోని జకినాలపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన కదిరే శేఖర్‌యాదవ్‌కు గురువారం పితృవియోగం కలిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం.. అభ్యర్థి శేఖర్‌యాదవ్ తండ్రి కదిరే సాయిలు (65) ఐదు రోజుల క్రి తం ట్రాక్టర్ డ్రైవర్ నడుపుతుండగా ఇంజన్‌పై కూర్చొని పొలం నుంచి ఇం టికి వస్తున్నాడు. ఈ క్రమంలో ఇప్పపహాడ్–జకినాలపల్లి రోడ్డులో బ్రిడ్జి వ ద్ద డ్రైవర్ సడన్‌బ్రేక్ వేయడంతో సాయిలు కిందపడ్డాడు. కుటుంబ స భ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తుండగా, గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎన్నికల్లో పోటీ లో కుమారుడు ఉండటంతో ఎన్నికల ప్రక్రియకు ఇబ్బంది కలుగకూడదన్న ఉద్దేశంతో మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులు చెప్పలేదు. అయితే, హైదరాబాద్ నుంచి మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువచ్చారు. దీంతో గెలి చిన సంతోషంలో ఉన్న అభ్యర్థితో పాటు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకు లు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు.

## ఫ్రైడే-డ్రైడే''కార్యక్రమం.

### –"ఫ్రైడే -డ్రై డే లో బాగంగా శుక్రవారం వర్కర్స్ మరుగుదొడ్లు శుభ్రపరచిన అనంతరం పరిశీలిస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి.

**చిన్నంబావి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి : మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో ప్రతి శుక్రవారం విధిగా నిర్వహించే కార్యక్రమంలో బాగంగా శుక్రవారం ఉదయం కూడా "ఫ్రైడే -డ్రైడే"కార్యక్రమం ఉల్లాసంగా,ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమం లో ఎక్కడ నీళ్లు నిలువకుండా హాస్టల్ మరియు చుట్టుపక్కల ప్రాంతమంతా శుభ్రం చేశారు. చెట్లకు నీళ్లు పోశారు. ఈ సందర్బంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – ఈ విషయంలో వర్కర్స్,విద్యార్థులకు ఉన్న చైతన్యం అభినందించదగ్గ విషయం. మళ్ళీ,మళ్ళీ గుర్తు చేయకుండానే ప్రతి శుక్రవారమే కాకుండా ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం రెండు పూటలా హాస్టల్ శుభ్రంగా ఉంచుకోవడం,ప్రతిరోజూ స్నానం చేసి,ఉతికిన బట్టలు దరించి,పౌష్టికరమైన ఆహారం తింటూ,అందరు ఆరోగ్యంగా ఉండటం పట్ల సంతృప్తిగా ఉంది. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగి%శీ%చాలని ఆకాక్షించారు. అనంతరం దగ్గరుండి చెట్లకు నీళ్ళు పో యించారు. వచ్చే సంవత్సరం మార్చి 14 నుంచి పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న ద్రుష్టా విద్యార్థులందరు బడిలో చెప్పే పాఠాలు,ఇక్కడ హాస్టల్లో ట్యూటర్స్ చెప్పే పాఠాలు శ్రద్ధగా విని వాటిని స్టడీ పీరియడ్లో నెమరువేసుకుని చక్కగా చదివి,అందరు మంచి ర్యాంకులతో పాస్ కావాలని కోరారు. పరీక్షలు ఇంకా మూడు నెలలే మిగిలి ఉన్నందువలన హాస్టల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని వర్కర్స్ ని ఆదేశించారు. ఎప్పటిలాగే ఎప్పటికప్పుడు వేడి,వేడి ఆహారం వడ్డిస్తూ,తాగడానికి గోరు వెచ్చని నీళ్లు అందించాలన్నారు.



# సవరమ్మను భారీ మెజార్టీతో గెలిపించండి

## -మన గడ్డంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం: మాజీ సర్పంచ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** నారాయణ పేట జిల్లా మఖ్తల్ మండలం గడ్డంపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సవరమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలోని మహిళలు యువకులు,గ్రామ పెద్దలు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి సవరమ్మ వార్డ్ మెంబర్లతో కలిసి గడపగడపకు వెళ్లి మహిళా మణులకు బొట్టుపెట్టి తప్పకుండా ప్రతి ఒక్కరూ తనకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఓటర్లను కోరారు. గడ్డంపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సవరమ్మకు పలు వార్డులలో ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ త్రివేణి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలనలో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మన స్థానికుడు కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చు కాబట్టి





మన గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సవరమ్మకు కేటాయించిన కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు,మాజీ సర్పంచ్ త్రివేణిజ్ఞానేశ్వర్,మాజీ ఉప సర్పంచ్ సౌరన్న,రామాంజనేయులు,గుండప్ప,నాగేష్ ,రాయప్ప అయ్యప్ప,అనిత,చక్రవర్తి, డబ్బుల వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:**
అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండలం బీచుపల్లి
గురుకుల స్కూలు కాలేజీ విద్యార్థులకు ఇటిక్యాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ రాధిక వారి సిబ్బందితో కలిసి ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది.620 మంది విద్యార్థులు ఉండగా 122 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేసిన అనంతరం డాక్టర్ రాధిక మాట్లాడుతూ.. విద్యార్థులకు అలర్జీలు జలుబు,దగ్గు, కడుపునొప్పి, ఇలాంటివన్నీ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తెలపడం జరిగింది. అనంతరం విద్యార్థులకు రోగాలు రాకూడదు అంటే హ్యాండ్ వాష్ చేసుకోవాలి పరిశుభ్రమైనటువంటి దుస్తులు వేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సూపర్వైజర్ వెంకటేష్,హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్,బీచు పల్లి సబ్ సెంటర్ ఏఎన్ఎంలు ఎం లక్ష్మి,అనిత బిచుపల్లి సబ్ సెంటర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:**
అలంపూర్ నియోజకవర్గంలోని శుక్రవారం రోజున ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనిత కృష్ణ సాగర్ ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రచారంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు పాల్గొని అనిత కృష్ణ సాగర్ నీ ఉంగరం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆరోగ్యకర ఆహారంపై అవగాహనతో ఫుడ్ ఫెస్టివల్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 12:**
సంప్రదాయ ఆధునిక వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ 10వ బెటాలియన్ పోలీస్ యూనిట్ పరిధిలో నిర్వహిస్తున్న సాయుధ చైతన్య స్కూల్ నందు శుక్రవారం రోజున విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది.వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలతో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, సామూహిక చైతన్య భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.అలాగే



ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు విద్యార్థులలోని ప్రతిభను వెలికితీస్తూ వారికి ఆనందాన్ని ఇచ్చే వేదికలుగా పనిచేస్తాయని అన్నారు.ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,సిబ్బందికి కమాండెంట్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ పాణి,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర్మారావు, నరసింహారాజు,షేక్షావలి స్కూల్ ప్రిన్సిపాల్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న అంకురోన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అంకురోన్ పల్లి గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి కొర్ర పద్మ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గుర్తు అయిన కత్తెర గుర్తుకు ఓట్లు వేయాలని గ్రామ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఒక్కసారి అవకాశమిస్తే గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని ఆమె భరోసా కల్పించారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఎలాంటి అల్లర్లు సృష్టించకుండా నిస్వార్థకంగా సేవ అందిస్తానని కొర్ర పద్మా రవి స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన పద్మ దూసుకొని వెళ్తున్నట్టు గ్రామ ప్రజలు వివరించారు. ప్రచారంలో ఆమె వెంట గ్రామ ప్రజలు మహిళలు తదితరులు ఉన్నారు






# బిఆర్ఎస్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

**అడ్డాకుల. డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని, అడ్డాకుల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీరు వంటి సమస్యలను తీర్చడంతో పాటు గ్రామంలోని ప్రతి వార్డులో మురికినీటి సమస్య లేకుండా డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలోని 12 వార్డులలో సిసి రోడ్లను ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా చెట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 17వ తేదీన జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.



# నూతన సర్పంచుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ఘన సన్మానం






## నూతన సర్పంచ్,వార్డు మెంబర్లకు,ఎమ్మెల్యే హార్దిక శుభాకాంక్షలు

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 12:**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రోజున మొదటి విడత స్థానిక సర్పంచుల ఎన్నికల భాగంగా గద్వాల మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో సర్పంచులు గెలుపొందిన సర్పంచులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కూడా సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం
ఎమ్మెల్యే మాట్లాడుతూ..
గ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడు మీపై ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించడం జరిగింది.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మీ గ్రామానికి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులను సన్మానించిన బాసు హనుమంతు నాయుడు





## -మీపై నమ్మకం పెట్టుకొని మిమ్మల్ని గెలిపించిన ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలి

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 12:**
గద్వాల నియోజకవర్గం గట్టుమండలంలో గ్రామ స్థానిక సర్పంచుల ఎన్నికల సందర్భంగా మొదటి విడతలో ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ బసు హనుమంత్ నాయుడు బలపరిచిన అభ్యర్థులు ఇందువాసి గ్రామ సర్పంచ్ సుధీర్ గౌడ్ తల్లి ఈడిగా లక్ష్మి, తప్పెట్లమోర్స్ గ్రామ సర్పంచ్ ఆశీర్వాదం, మాచర్ల గ్రామ సర్పంచ్ వజ్రమ్మ తిమ్మప్ప లను బాసు హనుమంతు నాయుడు శుక్రవారం రోజున శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..
మీ గ్రామాలలో మీపై నమ్మకం పెట్టుకొని మిమ్మల్ని గెలిపించిన ప్రజలకు



ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని గెలుపు పొందిన సర్పంచులకు తెలిపారు.

# గ్రామాభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యం

**- తిరుమలగిరి అభివృద్ధికి కాంగ్రెస్‌కే ఓటు - సర్పంచ్ అభ్యర్థి ప్యాట అనంతరెడ్డికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మద్దతు**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
హన్వాడ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ప్యాట అనంతరెడ్డికి మద్దతు ప్రకటించారు. గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడిన ఆయన, గ్రామాభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రుణమాఫీ చేస్తూ, మహిళలను ఆర్థికంగా బలపర్చే సంకల్పంతో పలు పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెరుగుతున్నాయని, యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ ఉచిత ప్రయాణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి ప్రయోజనాలను వివరించారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.
ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టియుసి రాములు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కొండారెడ్డి, గౌస్ మియా, జగన్ రెడ్డి, మున్నయ్య, కటికె బాలాజీ, కొండప్ప, కృష్ణ నాయక్, రాజేందర్, రామకృష్ణ రెడ్డి, కార్తిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు అభివృద్ధి ఫలాలు

**మ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే ప్రతి గడపకు నిజమైన అభివృద్ధి ఫలాలు అందుతాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండలంలోని కొనగట్టుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం కురుమయ్య కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే అసలైన అభివృద్ధి అర్హులైన లబ్ధిదారులకు చేరుతోందని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని శాఖలను, వ్యవస్థలను దెబ్బతీసి ప్రజలను ఇబ్బందుల్లో నెట్టేసింది అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టి, ప్రజలకు అందుబాటులో ఉంచుతూ, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. " గ్రామాభివృద్ధి, సంక్షేమం, ప్రగతి, గడపగడపకు చేరాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం," అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు శ్రీశైలం యాదవ్, రఘుపతి రెడ్డి, ఇప్పలి చెన్నయ్య , గుట్టమీద కుర్మయ్య, వై రామకృష్ణ, ఇ. జనార్ధన్ , ఇ చెన్నయ్య రేఖమయ్య, జోగు రాజు, బాల గోపి, ఇప్పలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్.

**రేణుక ఎల్లేష్ కు మద్దతుగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేంబర్, దళిత జర్నలిస్ట్ ఫోరం కమిటీ సంపూర్ణ మద్దతు.**

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీసాల రేణుక ఎల్లేష్ ను గెలిపిస్తే రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారుల సహకారంతో వీపనగండ్ల గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( ఎఫ్.సి.ఐ ) కన్సల్టేటివ్ సెంట్రల్ కమిటీ సభ్యులు కిరణ్ గుంటి, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ లు అన్నారు. శుక్రవారం వీపనగండ్ల గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీసాల రేణుక ఎల్లేష్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హ్యాండ్ బ్యాగ్ గుర్తుపై ఓటు వేసి మీసాల రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా మీసాల రేణుక ఎల్లేష్ ను గెలిపిస్తే రాష్ట్ర అన్ని శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకొని వీపనగండ్ల గ్రామానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారంలో ప్రజల సంపూర్ణంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లేశ్వరం గ్రామ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.

**కొల్లాపూర్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

ఎన్నికల ప్రచారంలో మల్లేశ్వరం వేంకల్ గ్రామ ప్రజలు బలపరిచిన అభ్యర్థి.బీఆర్ఎస్ పార్టీపోతుల శారదమ్మ పోతుల వెంకటేశ్వర్లు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని. గ్రామంలో వీధి వీధి వార్డులలో ర్యాలీగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పెద్దమ్మ గుడి దగ్గర మీటింగ్ సమావేశంలో పాల్గొని గ్రామ అభివృద్ధిపై వివరించారు.గ్రామంలోపార్టీ కార్యకర్తలతో గ్రామ ప్రజలతో కలిసి నినాధాలు చేసుకోంటూ ప్రజల ని ఆప్యాయంగా పాలకరిస్తూ మల్లేశ్వరం వేంకల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల అదేవిధంగా ఆంజనేయ స్వామి.పెద్దమ్మ తల్లి ఆశిశులు మల్లేశ్వరం గ్రామ ప్రజల పైన ఉండాలని మొక్కుకున్నారు.మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతు.మంత్రి జూపల్లి కృష్ణారావు 20 ఏండ్లు అధికారం లో ఉండి అభివృద్ధి చెయ్యలేని పనులను మాజీ ఎమ్మెల్యే.బీరం హర్షవర్ధన్ రెడ్డి 2 సంవత్సరాలు కరోనా ఉన్నా.3 సంవత్సరాలలో కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ని చేశారు మల్లేశ్వరం వేంకల్ గ్రామాల్లో వాటర్ వసతి లేక పోతే ఆనాడు 2 బోర్లుఎపిచ్చిన .పెంట్లవేల్లి నుంచి ఎంగంపల్లి తాండా మల్లేశ్వరం వేంకల్ గ్రామనికి బిడ్జి లేక పోతేబిడ్జి పెండ్లవెల్లి సమీపంలో ఉన్న వాగు దగ్గర బ్రిడ్జి నిర్మించారు. గ్రామంలో రైతులు బాదాపడుతుంటే మన ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర మాట్లాడి మినీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు చేయించిన అని మన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారుఈనాడు కాంగ్రెస్ పార్టీ ఆర్ హామీలు ఇచ్చి అబ్బాధాల కాంగ్రెస్ 2000/- పింఛన్ ని 4000/-చేస్తా అన్నాడు అది చెయ్యలే.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500/-లి ఇస్తా అన్నారు అవి ఇయ్యలే రైతులకు రుణమాఫీ చేస్తా అన్నాడు కొందరికి చేసిండు కొందరికి చెయ్యాలి మరీ రైతులు ఎంపాపం చేసింద్రు అని వాలకు రుణమాఫీ చెయ్యలేదు ఈ అబ్బాధాల కాంగ్రెస్.ఆడబిడ్డకు పెళ్లి అయితేకళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం లక్ష 16000 /- అవి ఇయ్యలే రైతు బంధు అన్నారు.రైతు బీమా అన్నారు ఇవ్వన్నీ ఎందుకు ఇస్తా లేరు అని



రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.మన మల్లేశ్వరం సంఘమేశ్వరానికి నేషనల్లి హైవే. ఐ ఖాన్ బిడ్జి తీసుక రావడం జరిగింది.పెద్ద గుట్ట ఐ ల్యాండ్ బీఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నాప్పుడుమన మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుక పోయిమంజూరు చేయించడం జరిగింది అని అన్నారుమల్లేశ్వరం వేంకల్ గ్రామ ప్రజాలరా నేను మీకు చెప్పింది అర్తం అయ్యింటదని నేను అనుకుంటున్నా ఈ అబ్బాధాల కాంగ్రెస్ మాటలు పట్టుకోని మీరూ వాలకు ఓటు వేయకండి మిమ్మల్ని నమ్ముకొని ఊరుని నమ్ముకోని ఉన్నవాలు మన పోతుల శారధమ్మా పోతుల వెంకటేశ్వర్లు గారి గుర్తు ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాగలరనిమిమ్ముల్ని శిరస్సు వంచి నమస్కారిస్తున్నానుబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు సారథ్యంలోమాజీ ఎమ్మెల్యే బీరవార్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలోజాయిన్ అయిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.వాలం ఈశ్వరయ్య .వాలం రవి కుమార్.వాలం రాజ్ కుమార్,జీపు రాజు.పోతుల కృష్ణ తేజ. టిఆర్ఎస్ పార్టీలోకి పార్టీ కండువాలు వేసి టిఆర్ఎస్ పార్టీలో వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే బీరవర్షవర్ధన్ రెడ్డి.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కలిసి పనిచేద్దాం

## : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ గ్రామీణ మండల పరిధిలో తాజాగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డినీ వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులుగా గ్రామ అభివృద్ధి పట్ల పట్టుదలతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. “ప్రతి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం మన ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం అని ఆయన చెప్పారు. పాలకులం కాదు సేవకులం అనే భావనలో సర్పంచ్‌లు ఉండాలి అని ఆయన సూచించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, కాలువలు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు, అంగన్‌వాడీ భవనాలు, యువత ఉపాధి అవకాశాలు ౧ ప్రతి అంశం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన వారికి సూచించారు. గ్రామాల్లో ఏ చిన్న సమస్య అయినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పరిష్కారం కోసం నేను వ్యక్తిగతంగా కృషి చేస్తాను. గ్రామసభలను బలోపేతం చేసి, ప్రజలతో సంప్రదింపులు పెంచి పారదర్శక పరిపాలన అందించండి” అని సూచించారు. గ్రామంలో కక్షలు, వర్గాలు, విభేదాలపై కాకుండా ప్రజలను ఒకటిగా కలిపి అభివృద్ధికి నాంది పలకాలని సర్పంచ్‌లకు సూచించారు. “ఒక్కరి మద్దతు కోసం కాదు, ప్రతి ఇంటి కోసం, ప్రతి కుటుంబం కోసం, మొత్తం గ్రామం కోసం పనిచేయాలని సూచించారు. గ్రామంలోని ప్రతి నాయకుడిని, ప్రతి వర్గాన్ని కలుపుకొని ముందుకెళ్లండి అని ఆయన చెప్పారు. సమిష్టిగా పనిచేస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలం ” అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,



గ్రామాల్లో వాటి ప్రభావం, పేద కుటుంబాల జీవనోపాధిపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గురించి కూడా ఎమ్మెల్యే వివరించారు. “సంక్షేమం మరియు అభివద్ధి %-% ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలు. అందుకే ప్రజలకు నేరుగా ఉపయోగపడే పథకాలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ దిశగా సర్పంచ్‌లు ప్రజలతో కలిసి పనిచేయాలి” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారే పల్లి సురేందర్ రెడ్డి, వెంకటాపూర్ శ్రీనివాస్ యాదవ్, మహబూబ్ నగర్ గ్రామీణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల స్థాయి పార్టీ ప్రతినిధులు, కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు గోటూరు విజయలక్ష్మి , రాజు నాయక్, జె.నారాయణ, బాబురావు, పి.కృష్ణయ్య, సింగిరెడ్డి మాధవరెడ్డి, రాజు గౌడ్, పెద్ద బావి రంగయ్య, నర్సింహులు, మల్లు జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్‌లు , వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ నగరంలోని కల్వరీ ఎంబీ చర్చిలో ఈ నెల 16న నిర్వహించనున్న క్రిస్మస్ సెలబ్రేషన్స్‌కు ముఖ్య అతిథిగా హాజరవ్వాలంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వాన సంఘం ప్రతినిధులు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులతో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, క్రిస్మస్ సందేశం శాంతి, ప్రేమ, సేవలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి వేడుకలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, అనుబంధాన్ని బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, రెవ. ఎస్. వరప్రసాద్, బి.ఐ. జాకాబ్, టి.ఎ. స్టెఫెన్, జె.ఐ. డేవిడ్, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.



# పదేండ్లు మోసపోయాం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో ప్రజలు మోసపోయారని, అభివృద్ధి పేరుతో మాత్రమే ఆశలు పెట్టించారనీ గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యారోని పల్లి సర్పంచ్ అభ్యర్థి పోశమోని లక్ష్మికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “పది సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో గ్రామాలకు నిధులు రాలేదు, అభివృద్ధి పనులు జరగలేదు, ప్రజల సమస్యలు పెరిగాయి. ఇప్పుడు ప్రజలు నిజమైన మార్పు కోరుకుంటున్నారు” అని అన్నారు. “పేదల సంక్షేమం కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తున్న ఏకైక పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయే అని ఆయన చెప్పారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి ముఖ్య రంగాల్లోనే కాదు, రైతు సంక్షేమం, మహిళా అభివృద్ధి కోసం కూడా అనేక పథకాలు అమలు చేస్తోందని, ప్రతీ ఇంటికి అభివృద్ధి ఫలాలు అందరికీ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు మంచి భవిష్యత్ కోసం, అభివృద్ధి కోసం పోశమోని లక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు ఆనంద్, శేఖర్, వెంకటయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జ్యోతిని గెలిపించండి :

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గొండ్యాల గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యం.జ్యోతిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా, ఆయన హన్వాడ మండలంలోని గొండ్యాలలో జ్యోతి తరుపున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రతి ఒక్క కుటుంబానికి నిజమైన అభివృద్ధి, నిజమైన సంక్షేమం అందుతుంది. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు%ౡ% ఇలా అనేక పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి చేరుతున్నాయి అని ఆయన చెప్పారు. ఇంకా మరింత సంక్షేమాన్ని, మరింత అభివృద్ధిని ప్రతి గ్రామానికి తీసుకురావాలంటే మీ ఆశీస్సులు, మీ పూర్తి మద్దతు మాకు అత్యవసరం” అని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, తాండా%-%వాడల పురోగతి కోసం జ్యోతి గారికి ఓటు వేసి గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, రామకృష్ణ, వెంకటాద్రి, రమేష్, పాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# చదువుకున్న సర్పంచ్ అభ్యర్థిని ఎన్నుకుంటాం

- చందాపూర్ గ్రామ యువకులు
- ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి..
గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తా
- చందాపూర్ సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని చందాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా చదువుకున్న వ్యక్తినే ఎన్నుకుంటామని చందాపూర్ గ్రామ యువకులు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి చందాపూర్ గ్రామ సర్పంచ్ గా అవకాశమిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలు తమను సర్పంచ్ గా ఆశీర్వదిస్తే.. ప్రతి నెల వచ్చే జీతం తీసుకోకుండా గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తానని మీడియా పరంగా హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతులైన అన్ని సమకూర్చుతానని ఆయన వ్యాఖ్యానించారు. నేను చదువుకున్న వ్యక్తిని నన్ను ఆశీర్వదిస్తే ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సంక్షేమ ఫలాలను అర్హులైన పేద ప్రజలకు అందజేస్తామన్నారు. గ్రామంలోని ప్రజలందరూ మన వాళ్లే అనే విధంగా ఎలాంటి విమర్శలకు తావునివ్వకుండా పరిపాలన కొనసాగిస్తానని.. తద్వారా గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి నన్ను గెలిపించాలని చందాపూర్ గ్రామ ప్రజలకు తిప్పర్తి పవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తమ యొక్క సంకల్పం అవినీతి రహిత మైన రాజకీయం చేయడమే ఏకైక లక్ష్యమన్నారు. దీంతోపాటు గ్రామంలో ప్రభుత్వ సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా గ్రామంలోని సబ్బండ కులాలకు కలుపుకొని వాళ్ళ సూచనలు సహకారాలతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా చదువుకున్న వ్యక్తి సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డికి గ్రామ ప్రజలు యువకులు మేధావులు బ్రహ్మరథం పట్టారు

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**కొల్లాపూర్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి**
మాచినేనిపల్లి గ్రామ ప్రజలు బలపరిచిన అభ్యర్థి పూర్ణ కంటి చంద్రయ్య ఉంగరం గుర్తు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపిస్తారని ప్రార్థిస్తున్నా. భారతీయ జనతా పార్టీ టిఆర్ఎస్ పార్టీ రెండు పార్టీలు బలపరిచిన అభ్యర్థి పూర్ణ కంటి చంద్రయ్య గ్రామంలో ఎంతోమంది సర్పంచులు వచ్చారు పోయారు కానీ ఎవరు గ్రామాభివృద్ధి వైపు చూసిన నాథుడు లేడు ఇక్కడ ఇంకో విషయము గుర్తుపెట్టుకోవాలి గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ గెలిచిన తర్వాత గ్రామానికి నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తాయి అందువలన ఎవరు మీరు చింతించాల్సిన అవసరం లేదు ఎందుకంటే రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన నాటి నుండి నేటి వరకు మాచినేనిపల్లి గ్రామంలో గుండుసున్న పథకాలు గంగపాలు ఇందిరమ్మ చీరలను ఇంటింటా మహిళాకు పంచాయతీ ఆరు గ్యారెంటీలు ఆగం చేసింద్రు మాచినేనిపల్లి గ్రామ అభివృద్ధి కావాలి అని అంటే నన్ను మీరు గెలిపిస్తే ఖచ్చితంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను ఓటు వేయడానికి సమయం దగ్గర పడుతున్నది 14 తేదీ ఆదివారం రోజు ఉదయం ఏడు గంటలకు ప్రారంభమయ్యే ఎలక్షన్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపిస్తారని మాచినేనిపల్లి గ్రామ ప్రజలను కోరుతున్నాను.




# కాంగ్రెస్ ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి

-కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను
భారి మెజారిటీతో గెలిపించండి
-పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 12ప్రజా జ్యోతి**
గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగాశుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడు కుర్తి,తిమాజీపేట మరియు బిజినపల్లి మండల కేంద్రాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇచ్చిన హామీల అమలులో మహిళలకు ఆర్.టి.సి బస్సుల్లో ఉచిత ప్రయాణం,500 రూపాయలకు సిలిందర్,ఉచిత విద్యుత్.రైతులకు రెండు లక్షలు రుణ మాఫీ,మహిళా సంఘాలకు రుణాలు,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్ళు ఇలా అనేక పథకాలు అర్హులైన నిరుపేదలకు అందుతున్నాయని,అభివృద్ధి,సంక్షేమం జరగాలంటే ప్రజా ప్రభుత్వంద్వారానే సాధ్యం అవుతుందని అందుకు కాంగ్రెస్పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారి మెజారిటీతోగెలిపించాలని అన్నారు.ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలి


-ఎస్బిఐ చీఫ్ మేనేజర్ రాకేష్ వర్మ



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ లో శుక్రవారం సిబ్బందికి సైబర్ నేరాలపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోజురోజుకూ సైబర్ నేరాల బారిన పడుతున్న ఖాతాదారుల సంఖ్య పెరుగుతోందని రాకేష్ వర్మ ఆందోళన వ్యక్తం చేస్తూ ఇలాంటిసందర్భాల్లో బ్యాంకు సిబ్బంది ముందువరుసలో ఉండి ఖాతాదారులకు మార్గదర్శనం చేయాలనిసైబర్ మోసాలకు గురైతె వెంటనే1930 టోల్ ఫ్రీనెంబర్కు ఫిర్యాదు చేసే విధానంపై వివరించాలనిమొదటగా బాధితులు ఫ్రంట్లైన్ సిబ్బందినే సంప్రదిస్తారని వారికి వెంటనే సహాయం చేసేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని,సైబర్ నేరగాళ్ల కొత్త పద్ధతులను గుర్తించేలా సిబ్బందికి అవగాహనకల్పించాలని అన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ నరేష్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ లీలావతి,అసోసియేట్స్ దినేష్,భాగ్యలక్ష్మి, అంజలి,షేక్ షర్ఫి,మాధవరావు,వర్షిణి,నవ కిషోర్ రెడ్డి,మాధురి,నికిత తదితరుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

-ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి
-ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 12ప్రజా జ్యోతి**
రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల చివరిరోజు ప్రచారంలో శుక్రవారం ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నాగర్కర్నూల్ మండల పరిధిలోనిపెద్దాపూర్,గుడిపల్లి,తూడుకుర్తి,గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,500 రూపాయలకే సిలిందర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతులకు రెండులక్షలు రుణ మాఫీ,మహిళాసంఘాలకు రుణాలు,ఇందిరమ్మ ఇళ్ళు,సన్న బియ్యం ఇలా అనేక పథకాలు అర్హులైన పేదలకు అందుతున్నాయని మరింత అభివృద్ధి,సంక్షేమం జరగాలంటే ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని కాంగ్రెస్పార్టీ బలపర్చిన సర్పంచ్,వార్డ్ అభ్యర్థులను భారి మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఎమ్మెల్సీవెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా క్షయ వ్యాధి నిర్ధారణ యూనిట్లో మొబైల్ ఎక్స్రే ఏర్పాటు

## -క్షయ నిర్ధారణ అధికారి డాక్టర్.రఫీఖ్

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 12ప్రజా జ్యోతి**

ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్లో భాగంగా నాగర్ కర్నూలు జిల్లాలో నిర్మూలించడం కోసం మొబైల్ ఎక్స్రే యూనిట్ ను శుక్రవారం జిల్లా అధికారులు ఇన్స్టాలేషన్ చేయించారు.జిల్లాలో క్షయ వ్యాధిని పారద్రోలేందుకు కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలువనరులను సమకూరుస్తున్నాయని అందులో భాగంగా ప్రతి ఒక్కరికి తెమడ పరీక్షతోపాటు ఎక్స్రే ద్వారా వ్యాధిని గుర్తించాలనే సంకల్పంతో మొబైల్ ఎక్స్ రే మంజూరు చేయించడానికి జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్, రఫిఖ్,డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్.శ్రీఘన,టెక్నికల్ ఇంజనీర్ సచిన్ పరాశర్ కృషి చేశారని,ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న సిబినాట్ ఉన్న 22 లక్షల విలువచేసే మొబైల్ ఎక్స్రే మిషన్ ను సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అది పని చేసేవీలుగా టెక్నికల్ ఇంజనీర్ వాడుకలోకి తెచ్చారని,గ్రామాలలో నిర్వహించే టీబి వ్యాధి గుర్తింపు శిబిరాలలో వ్యాధి అనుమానితులందరికీ పరీక్షలునిర్వహించే అవసరం ఉందని,జిల్లాలో టీబీ వ్యాధి నిర్మూలన కోసం క్యాంపులు ఏర్పాటుచేసి ఎక్సరే తీయించాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ టీబీ ఉద్యోగులకు సూచించారు.వ్యాధి నిర్ధారణ ఐన వారికి టీబీ మందులు అందజేసినట్లైతే వారికివ్యాధి తగ్గడంతో పాటు ఇతరులకు వ్యాధి సోకే అవకాశాలు ఉండవని ఆయన సూచించారు.



ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ లో భాగంగా దేశంలో 2025 చివరి నాటికి టీబీ రహిత భారత దేశంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని డాక్టర్ శ్రీ ఘన సూచించారు.సాంకేతిక ఇంజనీర్ సచిన్ పరాషర్ పరికరాలను ఉపయోగించే విధానము గురించి రేడియోగ్రాఫర్లకు,టీబి సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అధికారులతో పాటు శ్రీనివాసులు,ఆరిఫ్,శరత్ బాబు,ముక్తార్,రాజ్ కుమార్,గౌరీ కుమార్,సత్యారెడ్డి,రామచంద్ర జి, శోభారాణి పాల్గొన్నారు.

# ఉద్యమస్ఫూర్తితో రాజకీయ రంగ ప్రవేశం

- గ్రామంలో బీసీ హాల్ కమిటీకి కృషి
-బ్యాటు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి
- చెన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిజ్జుల ప్రేమలత రవి



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం ఉద్యమ స్ఫూర్తితో రాజకీయాల్లోకి రావడం జరిగిందని, చెన్నారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిజ్జుల ప్రేమలత రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ.. తమకు ఒక్క మారు సర్పంచుగా అవకాశం కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి ప్రజలకు కోరారు. ఈ సందర్భంగా బిజ్జుల ప్రేమలత రవి మాట్లాడుతూ గ్రామంలో బీసీ కమిటీ హాల్ కు ప్రత్యేక దృష్టి సారించి బీసీ హాల్ నిర్మాణం చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా పేదేంటి ప్రజలకు ఇందిరమ్మ గృహాలు వచ్చే విధంగా నిస్వార్ధంగా పేద ప్రజలకు అందజేస్తామన్నారు. గ్రామంలో గవర్నమెంట్ ల్యాండ్ లో పేద ప్రజలకు ప్లాట్లు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారాలతో అమలు అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. రాజకీయ నేపథ్యం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని. అదేవిధంగా 2016 నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామంలో అత్యధికంగా గుడిసెలు ఉన్నాయని తమను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో గుడిసెలు ఉన్నవారికి పక్కా గృహాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదంటి ప్రజలకు అందజేస్తాం



ప్రచారంలో దూసుకెళ్తున్న అభ్యర్థి పానుగంటి శ్రీదేవి
గువ్వలోనిపల్లి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**


గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే, ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలు నిరుపేదలకు నిరుపేదలకు అందజేస్తామని కాబోయే సర్పంచ్ పానుగంటి శ్రీదేవి నరసింహ పేర్కొన్నారు. గువ్వలోనిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రచారంలో భాగంగా ప్రతి గడప గడపకి వెళ్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తద్వారా నన్ను ఆశీర్వదించి సర్పంచుగా గువ్వలోని పల్లి గ్రామ ప్రజలకు ఎన్నుకోవాలని సర్పంచ్ అభ్యర్థి విజ్ఞప్తి చేశారు. గువ్వలోని పల్లి గ్రామ సర్పంచ్ గా గెలవడం ఖాయావని గ్రామ ప్రజలు ధీమా వ్యక్తం చేశారు. కాగా నాయకులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మా భర్త పానుగంటి నరసింహ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందడం జరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. తద్వారా గ్రామ ప్రజలు ఈసారి మమ్మల్ని సర్పంచ్గా ఆశీర్వదిస్తే గ్రామంలో మౌలిక వసతులతో పాటు విద్య వైద్యం యువతకు ఉపాధి కల్పన కల్పిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా గ్రామం పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు పుష్కర ఘాటు కొరకు ప్రయత్నాలుకొనసాగిస్తామన్నారు. గ్రామంలో గోశాల ఏర్పాటు చేసి, ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు వచ్చే విధంగా పరిపాలన అందిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గతంలో మేము సేవా కార్యక్రమంలో భాగంగా దిండి గ్రామంలో సాయిబాబా టెంపుల్ నిర్మాణం చేయడం జరిగిందని అదే స్ఫూర్తితో గ్రామంలో నూతనంగా అంజనేయ స్వామి ఆలయం ఏర్పాటు చేశామని రాబోయే రోజుల్లో గ్రామంలో ప్రతి గడపకు పేదలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ స్పష్టం చేశారు. కాగా గ్రామంలో 860 ఓట్లు ఉన్నాయని వార్డ్ మెంబర్లు 8 మంది ఉండగా అందులో ఏడు మంది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం ఎన్నిక అయ్యారని మిగతా ఒక వాడు కు సర్పంచ్ స్థానానికి పోటీ జరుగుతుందని తద్వారా గ్రామ ప్రజలు గ్రహించి తమను గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామములో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలను అర్హులైన పేద ప్రజలకు అందజేస్తామన్నారు. ఆమె వెంట గ్రామ ప్రజలు యువకులు, వృద్ధులు , తదితరులు ఉన్నారు

# గ్రామంలో మౌలిక వసతుల కల్పన కృషి

## ప్రచారంలో దూసుకుని వెళ్తున్న కోర్టికల్ సర్పంచ్ అభ్యర్థి కొంకి పద్మ కృష్ణయ్య

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

కోటికల్ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించి అమలు అయ్యే విధంగా చర్యలు చేపడతామని సర్పంచ్ అభ్యర్థి కొంకి పద్మ కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గడపగడపకు తమ బ్యాటు గుర్తుకు అత్యధికంగా గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాల్లో అర్హులైన పేదలకు అందజేయడమే ఏకైక లక్ష్యం అన్నారు. తద్వారా గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రత్యేకంగా సిసి రోడ్లు లైట్లు తో పాటు విద్య వైద్యం యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తామని భరోసా కల్పించారు. తమకు గతంలో ఉపసర్పంచ్ గా చేసిన అనుభవం ఉన్నదని నిస్వార్థ రాజకీయాలు గ్రామంలో ఉండే విధంగా పరిపాలన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రచారంలో గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నాగర్ కర్నూల్ మోడల్ స్కూల్ విధ్యార్థి ఎంపిక

**నగర్ కర్నూల్ : 12 డిసెంబర్ప్రజా జ్యోతి**

స్కూల్ గేమ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (%ూ+ఖీ×%) 69వ,రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగర్ కర్నూల్ మోడల్ స్కూల్ విద్యార్థి అస్గని జస్వంత్ సాగర్ ఎంపిక అయినట్లుపాఠశాల ప్రిన్సిపల్ టి. మురళి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు.నారాయణపేట జిల్లా కర్నే లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల10వ,తేదీన జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో ప్రతిభ కనబరచి ఈనెల 18 నుంచి 20 వరకు వికారాబాద్ లో జరిగే 69వ,స్కూల్ గేమ్ పెడరేషన్ అఫ్ ఇండియ రాష్ట్రస్థాయి పోటీలకు అస్కని జశ్వంత్ సాగర్ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మురళితెలిపారు.ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్,పి.రవి తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం జశ్వంత్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

